# పుణ్యభూమి - నా దేశం

-శ్రీమతి కె.వాసవదత్త రమణ

"నాన్నగారూ! నా చిన్నతనంలో ఈ వీధిలో ఉండే వాళ్లు 'హైమ అని నా స్నేహితురాలు. వాళ్లిక్కడే ఉన్నారా?" కుతూహలంగా అడిగాను.

ఆయన నా నెరిసిన వెంట్రుకల వంక చూసి నవ్వుతూ "ఏమిటీ, వాళ్లంతా నీకు ఇంకా గుర్తున్నారా!" అన్నారు.

నేను చిన్నగా నవ్వుతూ "బాల్యం గుర్తుకు వస్తే అందరం చిన్న పిల్లల్లా ఫీలవుతాం నాన్నగారూ", అయినా మనిషి అన్నీ మరచి చిన్న పిల్లాడిలా మారి పోయేది ఇద్దరు వ్యక్తుల ముందు, ఒకటి తల్లిదండ్రులు, రెండు బాల్య స్నేహితులు. నేనీ మాటలు చెబుతున్నప్పుడు ఆయనకు నేను చిన్న పిల్లలా తోచి ఉంటానేమో, పడక కుర్చీలోంచి మెల్లగా ముందుకు వంగి, నా తల ఆప్యాయంగా నిమిరారు.

"మీనా ఎన్నాళ్లయిందమ్మా నిన్ను చూసి, నీ మాటలు విని, మనసంతా తెలియని ఆనందంతో నిండి పోయింది, నిన్ను నీ పిల్లల్ని చూశాక!" ఆఖరి మాటలం టున్నప్పుడు ఆయన గొంతు వణికింది. నాకూ మాట పెగల్లేదు. అలాగే ఆయన తొడమీద తల వాల్చాను, కంట్లో నీటి చెమ్మ చేరుతుండగా!

"ఎక్కడ ఇండియా? ఎక్కడ అట్లాంటా!" పదిహేనేళ్ల జీవితం అక్కడ గడిపినా నా మనసంతా నా ఇంటి చుట్టూ నా వాళ్ల చుట్టూ ప్రతిక్షణం పరిభ్రమిస్తూనే ఉంది, పరితపిస్తూనే ఉంది. ఫోన్లు, ఇంటర్‌నెట్‌లలో అయినవాళ్ల గొంతులు ఆప్యాయంగా పలకరిస్తున్నా, నా హృదయం వాళ్ల సాన్నిహిత్యాన్ని కోరుకుంటూ తపించిపోయేది.

అమ్మ పోయినప్పుడు, ఒకసారి మాత్రమే రాగలిగాను ఇండియా. అదీ కూడా అమ్మ ఆఖరి చూపు కూడా దక్కలేదు. "అమ్మా, అమ్మా అంటూ దిక్కులు పిక్కటిల్లేలా ఏడ్చాను. అయినా అమ్మ రాలేదు. బ్రతి కున్నన్నాళ్లూ అమ్మ. "మీనా! ఒక్కసారి రావే, పెళ్లవగానే రివ్వున పక్షిలాగా ఎగిరిపోయావు. నిన్ను చూడాలని ఉందే" అంటూ ఫోనులో మాట్లాడుతుంటే నా మన సంతా వికలమయ్యేది.

తొలి కాన్పు అక్కడే అయితే పుట్టబోయే బిడ్డకు అమెరికా పౌరసత్వం వస్తుందని ఆశ వల్ల ఇండియా వెళ్లాలన్న కోరికను పుటుక్కున తెంపేయాల్సి వచ్చింది. ఫోన్లో అమ్మనయినా ఇక్కడకు తెచ్చుకుందామనుకుంటే మా అత్తగారు సరదాపడి వచ్చేసింది. నేనే మీనాక్షికి దగ్గరుండి పురుడు పోస్తానని అంటూ.

పిల్లలు పెద్దవాళ్లయి కాలేజీలకు వెళుతున్నారు. ఆర్థిక అవసరాలు చక్కగా తీరిపోగా కొద్దిపాటి ధన వంతుల జాబితాలో మేమూ చేరిపోయాము. చాలా కాలం తరువాత ఇన్నాళ్లకి, ఇప్పటికి, వీలు చిక్కింది, నా వాళ్లను చూడ్డానికి. వార్ధక్యంలో ఉన్న నాన్నగార్ని చూడగానే గుండె కలుక్కుమంది ఒక్కసారి. నా వాళ్లం దరికీ దూరంగా ఉండి నేను సాధించిందేమిటి? గొప్ప వాళ్లం అన్న పేరు, పుష్కలంగా బ్యాంకులో డబ్బు. అంతేగా!

❖ ❖ ❖

"ఏమండీ! వదినగారొచ్చారుటగా, అమెరికా నుండి, ఎందుకంటారు? మా తమ్ముడి గది గుమ్మం పక్కగా వెళుతుండగా మా మరదలి గొంతు విని పించింది. ఒక్క క్షణం ఆగాను.

"ఊరికేనె రాధ, చాలా సంవత్సరాలయ్యిందిగా మనందర్నీ చూసి" తమ్ముడు రఘు అన్నాడు.

"ఏవండీ నాకయితే అలా అనిపించడంలేదు. ఇక్కడ ఆస్తిపాస్తులు కొనాలని ఆలోచనలో ఉన్నట్టున్నారు. బోలెడు సంపాదించారుగా.

"పోన్లే అలాగే అనుకో, వాళ్ల డబ్బు, వాళ్లిష్టం" తమ్ముడు విసుగ్గా అన్నాడు.

"బానే ఉంది నేనేమన్నాను. ఏదో మీది చిన్న ఉద్యోగం, ఇద్దరు పిల్లలు ఎదుగుతున్నారు కదా. మీ నాన్నగారి ఆస్తి అంతా మనకే రాసిస్తే వదినగారుండగనే, రాతకోతలయిపోతాయి గదా.

మాట పూర్తవకముందే "రాధా పిచ్చిగా మాట్లాడకు" రఘు గొంతు కఠినంగా పలికింది.

"నేను తెలివిగానే మాట్లాడుతున్నాను. మీ నాన్నగారు ఆస్తి మీకూ, ఆమెకు సమానంగా ఇస్తానని పదే పదే అంటున్నారుగా. అదేం కుదరదు. అంతే" రాధ ఆవే శంగా అంది.

నా కాళ్ల కింద భూమి కంపించినట్లయింది.

"వదినగారూ ఎన్నాళ్లయింది మిమ్మల్ని చూసి"

అంటూ ఎంతో ఆప్యాయంగా పలుకరించిన రాధేనా ఇలా మాట్లాడటం. నేనేమయినా నాన్నగారి ఆస్తి పట్టుకు పోదామని వచ్చానా? రాధది ఎంత నటన, ఎంత మోసం. నాలో నేను ఉడికిపోయాను, కుమిలిపోయాను ఆరోజంతా.

❖ ❖ ❖

'మీనా' ఎన్నాళ్లకు. 'ఎంత మారిపోయావే' చిన్ననాటి స్నేహితురాలి ప్రేమపూర్వకమైన పలకరింపుకు పులక రించిపోయాను.

'హైమ' ఎలా ఉన్నావ్? ఆప్యాయంగా అడిగాను రెండు చేతులు పట్టుకుంటూ.

హైమ ఎంతో హడావుడి చేసింది నన్ను చూసి. ఇద్దరం కూర్చొని ఇన్నేళ్ల కబుర్లన్నీ కలబోసుకొని చిన్న పిల్లల్లాగా మాట్లాడుకున్నాం. అత్తయ్యా, అత్తయ్యా అంటూ తన ఇద్దరి పిల్లలూ నన్ను వదల్లేదు నేను వెళ్లే వరకు. మళ్లీ నా బాల్యం తిరిగి వచ్చినట్లయింది- హైమతో మాట్లాడుతుంటే. వాళ్లాయనకు పరిచయం చేసింది- ప్రసాద్. చాలా కలుపుగోలు మనిషి. సరదాగా మాట్లాడాడు. హైమ అదృష్టవంతురాలను కున్నాను. వాళ్ల బలవంతం మీద అక్కడే భోంచేసి ఎంతో సంతోషంగా ఇల్లు చేరాను.

నాలుగు రోజులు బొర్రా గుహలు, అరకులోయ... అంతా తిరిగి వచ్చాము. పిల్లలు అందరూ సరదాగా తిరిగారు. నా మనసుకు నేను సర్దిచెప్పుకున్నా. ఎంత స్వార్థపరులైనా, ఎంత చెడ్డవాళ్లయినా, వాళ్లు నా వాళ్లు, నాన్న రక్తం వాళ్లలో ప్రవహిస్తుంది. అమ్మ మంచితనం వాళ్లలో అంతర్లీనంగా ఉంది అనుకుంటూ వాళ్లతో సరదాగా కలిసిపోయాను. నాన్నగారు దూర ప్రయాణం చేయలేనని మాతో రాలేదు. మా అత్తగార్ని ఆయనకు తోడుగా పెట్టి బయలుదేరాము.

❖ ❖ ❖

ఒక వారం రోజుల తరువాత హైమ భర్త ప్రసాదు వచ్చాడు నన్ను చూడటానికి.

"రండి, హైమ రాలేదా? కూర్చోండి" అన్నాను.

"తనకి కుదరలేదు. అందుకే నేను వచ్చాను. మీరు వెళ్తున్నారటగా?" అంటూ సోఫాలో కూర్చున్నాడు.

"అవును, మావారు రోజూ ఫోన్ల మీద ఫోన్లు చేస్తున్నారు" చిన్నగా నవ్వుతూ చెప్పాను.

"మీరేమీ అనుకోనంటే ఒక్కమాట" అన్నాడు ప్రసాద్.

నేను ఆశ్చర్యంగా చూశాను చెప్పమన్నట్లుగా.

"నాకు నోరు రావడంలేదు" అంటూ ఆగాడు.

## సృజనయాత్ర

"ఏమిటండీ మీరిప్పటికీ రాస్తూనే వున్నారు
ఇంకా ఎన్నాళ్లని?"
అది నా హితైషి ఆత్మీయ ప్రశ్న.
"రాస్తూనే వుంటాను మిత్రమా
నా నిండు గుండె చివరి గంట మోగేదాకా"
అదీ నా సునిశ్చిత సమాధానం.
రచన, శ్వాస
నాలో సమాంతరంగా సాగే క్రియలు.
రాయడం ఆగితే
ఊపిరి ఆగిపోయినట్టే.
ఎప్పటికప్పుడు నా కవితల్లోకి ఎక్కందే
నేనున్న సమాజానికి నిద్రపట్టదు.
నా కవితలతో శ్రుతి కలుపుకున్నప్పుడు
కన్నీళ్లు పొందే తాదాత్మ్యం ఏమని చెప్పను?
ఎన్నెన్నో సంఘటనలు
తమకు అక్షరాకృతి కలిగేదెప్పుడా అని
నా కలం ముంగిట్లో కాచుకుంటాయి.
పుట్టబోయే పుస్తకం
నా పుట్టినరోజు ఇంకా రాదేమిటని
క్యాలెండర్ మీద విసుక్కుంటూ వుంటుంది.
కారణం?
ప్రతి సంవత్సరం నా జన్మదినమే కదా
ఆ కొత్త పుస్తకం అవతరక్షణం.
అందుకని
నా కవితలు నాతో వుండేవి పలికేటంత వరకే.
ఆ పైన అవి పాఠకుల
నయన బింబాల్లో ప్రతిబింబిస్తాయి.
అభిమానుల హృదయోద్యానాల్లో విహరిస్తాయి.
నైరాశ్యాన్ని కొనగోటితో చిమ్మేస్తూ
జీవితం పట్ల
సరికొత్త ఆశలను అంకురింపజేస్తాయి.
నేను మాత్రం అనుకున్నానా
అక్షరావనిలో నా సృజనయాత్ర
ఇంతకాలం నిరంతరంగా విక్రమిస్తుందని.
నేను నేనుగా ఈ యాత్ర విరమించుకోను.
అదే స్వచ్ఛంద విరమణ కోరుకుంటే
అప్పుడు చూస్తాను.
అందాకా ఇదే క్రమం
ఈ గతిలోనే నా రచనోద్యమం.

-డా॥ సి. నారాయణరెడ్డి

# సశేష ప్రేమలు

ఒలికిన అమృత బిందువు
క్షేత్రమై ప్రతిబింబమై
వెచ్చని ఒడిగా మారుతుంది
అమ్మ నిండు కుండ
స్తుతిస్తే నొచ్చుకుంటుంది.
అపురూప మాణిక్యం
కొండంత లాలనతో
గారాల పట్టీగా
ఎదిగి ఎదిగి
వొదుగుతుంటాం కదా
ఎప్పటికప్పుడు
దిష్టితీసి ఆయువు పోసి
మళ్ళీ మళ్ళీ అమ్మే అవుతుంది
అవిశ్రాంతంగా ప్రేమ పొందడమే తప్ప
ఋణ ఖాతాను ఎలా తెరవగలను
ఆకాశ విహారమై
ఊహాలోకపు అంచుల్ని తాకినపుడు
యవ్వనరేకలు విచ్చుకున్నాయి
స్వప్న సాక్షాత్కారం కాగానే
మరో ఒడి ఆలి అయ్యింది
అనురాగ పంటలు పండి
ధీరోదాత్త చిత్తంగా
చిగురంత ప్రేమలో కూడా
కరిగి కరిగి
సంలీనమౌతాం కదా
ఎప్పటికప్పుడు వెన్నుదన్నై
మళ్ళీ మళ్ళీ భుజాన్నే తడుతుంది
పూర్ణంగా ఆవహించుకుంటాను తప్ప
ఆలిని సగమెలా చేయగలను
ఎన్ని యిళ్ళల్లో
దీపాలై వెలుగుతున్నారో
ఎన్ని శ్రమల్ని మూటగట్టి
బతుకు రథాన్ని నడిపిస్తున్నారో
ఎన్ని మెతుకుల్ని గోరుముద్దలు చేసి
కొసరి కొసరి తినిపిస్తున్నారో
ఎన్ని కలల్ని రంగు రంగులుగా
సమున్నతంగా ఎగరేస్తున్నారో
ఎన్ని గెలుపులకు నెలవులుగా
మూలాలౌతున్నారో.

–దాట్ల దేవదానం రాజు

నాకు కనుబొమలు ముడుచుకున్నాయి విషయం అర్థంగాక.

"మా పెద్ద పాపకి రెండ్రోజుల క్రితం బాగా కడుపు నొప్పి వస్తే ఆస్పత్రిలో చేర్చాము. అపెండీసైటిస్ అని ఆపరేషన్ చేశారు. దాదాపు పదివేల బిల్లయింది. మీరు కొత్తగా ఇండియాకి వచ్చారు. మిమ్మల్ని అడిగితే బావుండదు అంటే హైమ పర్వాలేదు, మిమ్మల్ని అడగమంది. దిగులుగా ఉన్న అతని ముఖం చూస్తే జాలేసింది తన మీద.

"నేను డబ్బు ఇవ్వలేను" అని నిర్మొహమాటంగా అందామనుకొన్నాను. కానీ, పెద్దపాప ముఖం నా కళ్ల ముందు కనపడింది. 'అత్తా, అత్తా' అంటూ ఆ రోజంతా నాతోటే ఉంది. అందులోనూ నాకు ఆడపిల్లలు లేరేమో! ఆ అమ్మాయిలను చూస్తుంటే చాలా ముద్దేసింది. నన్ను నేను సముదాయించుకొని, లోపల్నించి డబ్బు తీసుకువచ్చి అతని చేతిలో పెట్టాను.

"చాలా సంతోషమండి. నాకు డబ్బు అందగనే తీసుకువచ్చి మీ నాన్నగారింట్లో ఇచ్చేస్తాను. మీకు పంపే ఏర్పాటు చేస్తాను" అంటూ ఆయన ఎంతో నమ్మకంగా చెప్పాడు.

"వద్దులెండి. ఇది అప్పుగా ఇవ్వడంలేదు నేను, కనుక మీరు నాకు ఈ డబ్బు తిరిగి ఇవ్వక్కర్లేదు" అన్నాన్నేను.

అతని కళ్లు కృతజ్ఞతతో మెరిసాయి.

❖ ❖ ❖

ఇండియాకు రాగానే, మా బంధువులు ఎంతో ఆదరణతో మాట్లాడారు. కొంతమంది ఆయన చేసే ఉద్యోగం జీతం తెలుసుకొని ఎంతో సంతోషించారు. నా నగల గురించి, బంగారం గురించి తరచి తరచి అడిగి తెలుసుకొని తృప్తిపడ్డారు.

నాకెందుకో బాబా పారాయణంలో వాక్యాలు గుర్తొచ్చాయి. "అందరూ డబ్బు కావాలంటారు. నగలు, నాణేలు కావాలంటారు. కానీ బ్రహ్మజ్ఞానం కావాలని మాత్రం కోరరు" అంటారాయన.

అలాగే అందరూ కూడా నా డబ్బు గురించి, హోదా గురించి, అమెరికా జీవితం గురించి, విలాసాల గురించి అడిగివాళ్లే కాని, నా గురించి కానీ, నువ్వు సుఖంగా ఉన్నావా, అమ్మ పోయింది కదా ఒంటరిగా బాధపడుతున్నావా... ఇలా 'నా' గురించి ఎవరూ మాట్లాడలేదు. కనీసం అటువంటి ఆప్యాయతను కోరుకుంటున్నానని ఎవరూ గుర్తించలేదు.

అందరికీ ఒకటే లక్ష్యం... డబ్బు.. డబ్బు.. డబ్బు...!!

ప్రతివారిలోనూ ఒకటే ఆశ సుఖంగా బ్రతకడం. ఆ సుఖం డబ్బు నుంచే వస్తుందన్న భ్రమలో మునిగి తేలుతున్నారు. నా లక్ష్యం నెరవేరిందని, నేను సుఖంగా ఉన్నానని అసూయపడుతున్నారు.

నాకు మెటిరీయలిస్టిక్‌గా వుండే అమెరికాకు సంస్కృతీ సంప్రదాయాలు మేళవించిన ఇండియాకు పెద్దగా తేడా అనిపించలేదు.

నాలో భ్రమలు తొలగిపోయాయి, నేను నేనయ్యాను. అమెరికా ఇండియా ఒక్కటే. ఇంకా చెప్పాలంటే ఇండియన్లు గ్లోబలైజేషన్‌లో అమెరికాలా మారడానికి. వాళ్లలా విచ్చలవిడిగా బ్రతకడానికి అందరూ సుముఖంగా ఉన్నారు. ఆ దిశగా ప్రయత్నం చేస్తున్నారు.

అమెరికా వెళ్లేముందు అదే మాట నాన్నగారితో అన్నాను, ఉక్రోషంగా! బదులుగా నాన్నగారు నవ్వేశారు నిర్వేదంగా. ఆ నవ్వు లోతుల్లో ఎన్నో అర్థాలు స్ఫురించాయి నాకు.

❖ ❖ ❖

ఆ రోజే నా ప్రయాణం!

రఘుని, రాధను నాన్నగారి సమక్షంలోకి పిలిచి చెప్పాను. "నాకీ ఆస్తిలో ఎలాంటి వాటా వద్దు. అంతా మీకే చెందేలా వ్రాయించండి నాన్నగారి చేత" నేను ఎప్పుడయినా ఇండియాకి వచ్చి ఇంటికి వస్తే కాస్త పసుపు కుంకుమ ఇచ్చి నన్ను పంపితే చాలు." ఎంతో ఎమోషనల్‌గా అన్నాను.

రాధ ముందుకు వచ్చి నా రెండు చేతులు పట్టుకొని "అంత మాటనకండి వదినగారూ. ఇది మీ ఇల్లు, మీరు పుట్టి పెరిగిన ఇల్లు. ఈ ఇంటిపై మాకెంత హక్కుందో మీకు అంత హక్కుంది. ఎప్పటికీ ఉంటుంది" అంటూ కన్నీళ్లు పెట్టుకుంది.

తన మాటలకీ, నిజాయితీకి నేను కరిగిపోయాను.

మళ్లీ తనే అంది, "వదినగారూ మీరు ఊరెళ్లినప్పుడు మేమందరమూ మాట్లాడుకున్నాము. మామయ్యగారు చెప్పింది మాకు చాలా సబబనిపించింది. ఆడపిల్ల ఎంత ఆస్తి భర్త ద్వారా సంపాదించినా పుట్టింటి ఆశ ఎప్పటికీ వుంటుంది. అందుకే, ఎవ్వరి వాటా వారిదే! మామయ్యగారు ఎలా చెబితే అలా చేద్దామని అనుకున్నాము. అత్తయ్యగారు లేరని అనుకోకండి. నేను ఏ క్షణంలో ఈ ఇంటి కోడల్ని అయ్యానో అప్పటినుంచి మీ అందరికీ 'అమ్మనే' అమ్మను. నేను" ఆర్ద్రంగా అంది.

'రాధా' అంటూ తనని గట్టిగా కౌగలించుకొని ఏడ్చేశాను. తన మాటలకు నాన్నగారి కళ్లలో ఎంతో సంతృప్తి. రఘు ముఖంలో సంతోషం కొట్టొచ్చినట్టు కన్పించాయి.

భిన్నత్వంలో ఏకత్వం.. ఏకత్వంలో భిన్నత్వం... ఇదే.. భారతదేశం. కాసేపు స్వార్థం.. మళ్లీ మమకారం.. అంతులేని ఆప్యాయత. మెరమెరలాడే అసూయలు.. ఇన్నింటి కలబోత ఈ భారతీయత.

ఎంత చెడు చేసినా ఎవరికీ హాని చేయని మనస్తత్వమే అంతిమ గమ్యం.

నాన్నగారి పాదాలకు చటుక్కున వంగి నమస్కరించాను. "దీర్ఘ సుమంగళీభవ" క్షేమంగా వెళ్లి త్వరగా మన దేశానికి వచ్చేయమ్మా! నీ కోసం ఎదురు చూస్తుంటాను" ఆయన గొంతు వణికింది.

"తప్పకుండా నాన్నగారు. త్వరలో తిరిగి వచ్చేస్తాను. మీ అందరితో కలిసిపోయి మళ్లీ చిన్నపాటి మీనాక్షి నవ్వాలని ఉంది" గాద్గదికంగా అన్నాను కన్నీరు తుడుచుకుంటూ.

నా వారినందరినీ వదల్లేక.. వదల్లేక.. వదిలి.. భారంగా బయల్దేరాను ఎయిర్‌పోర్ట్‌కు.

❖ ❖ ❖

'అత్తా' ఎయిర్‌పోర్టులో కారు దిగుతుండగా హైమ కూతురు 'దీప' పరుగున వచ్చింది దగ్గరకు. అప్పుడే వికసిస్తున్న అందాలు, కల్మషం లేని చిరునవ్వు విచ్చుకున్న ముద్దబంతి పూవులా మనోహరంగా వుంది. "దీపా, ఎలా ఉన్నారు? కడుపు నొప్పి వచ్చిందటగా. తగ్గిందా? ఇక్కడికి ఎందుకొచ్చావురా?" ఎంతో ఆత్రుతగా అడిగాను తన చేయి పట్టుకుని.

దీప కళ్లు రెపరెపలాడాయి. "అమ్మ ఈ ఉత్తరం, డబ్బు మీకివ్వమంది" అంది తడబాటుగా.

"మీనా!

తన భర్త గురించి చెడుగా చెప్పుకోకూడదని నేర్పిన సంస్కృతీ, సంప్రదాయం మనది. కానీ, నీ దృష్టిలో నేను హీనంగా నిలిచిపోవడం ఇష్టంలేక మన సాంప్రదాయ గీతను తొలిసారిగా దాటుతున్నాను. నా.. భర్త... లంచగొండి... ఉద్యోగంలోంచి తీసేశారు. అవినీతిపరుడని, విలాస జీవితానికి అలవాటుపడి, ఊరంతా అప్పులుచేసి, నవ్వులపాలయి, మాకు భవిష్యత్తు లేకుండా చేస్తున్నారు. మొన్న తాగిన మైకంలో దీప మీద వంకబెట్టి నీ దగ్గర డబ్బు తెచ్చానని చెప్పి

## అవ్యయము

నేడు నా ముంగిట్లోని చిన్నా పొన్నా చెట్లన్నీ
చిరు సిగ్గుల సింగారాలొలికిస్తూ
మురిసి మెరిసిపోతున్నాయి
బంగారు సూర్యకిరణాల కాంతికి
లేత చెక్కిళ్ళపై మంచు ముత్యాల బిందువులు
తుళ్లి తుళ్లి పడుతున్నాయి
ముత్యాల బిందువుల్లో తడుస్తూన్న పాటల
పల్లవులు
పాటల పల్లవులని అరకొర కొరికి
చిరు చిరు రెక్కల చప్పుళ్లతో
చెట్టు చెట్టుకీ తిరిగే పసితనాల పక్షి గుంపులు
నా ముంగిలంతా రంగు రెక్కల వయ్యారాల
వొంపులే
నేడు చెట్టంతా ఒక పూల రథమే
పూలరథం మీద గంధర్వ గాయక బృందం
బృందంలో ఆనందాల పలకరింతలూ
వసంతరాగాల వొళ్లు విరుపులూ
ముక్కులతో పాట ముక్కల్ని పంచుకుంటూ
గొంతులోకి జారిన పచ్చిరసాల సారాల గాన
వాదాలతో
ఒక చక్కని అవ్యయ గీతానికి శ్రుతి కూర్చుకుంటున్న
కళాకారులు
ఇప్పుడెవ్వరూ మాట్లాడకండి
ఈ వనమహోత్సవ కచ్చేరీని వినండి
భూమికీ గాలికీ, మేఘాలకీ స్వరలోకాలకీ
శుభాకాంక్షలందిస్తున్న యీ శుక సంగీతాన్నీ
లిపిలేని పాటల కమ్మదనాన్నీ ఆస్వాదించండి
ధ్యాన మధుపానంగా ఆనందంగా.
నేడీ చిన్న ముంగిలంతా మునివాటిక
అయిపోయింది
ఎక్కడెక్కడినించో ఎగిరెగిరి వచ్చిన రంగు రంగుల
అతిథులు
జగతి కల్యాణానికై గళం విప్పిన రుత్విక్కులు..
రాగాల సారణులు.. ఎర్ర ముక్కుల చిలకలు
రామ రామా అని అందరిచేతా పలికించే రాజ
రుషులు.
ఈ విద్యుల్లతా మాలికల గీతాన్ని
స్వానుభవంగా ఆస్వాదించండి
అవ్యయానంద మంత్రముగ్ధులు కండి.

–ఆదూరి సత్యవతీదేవి

నపుడు, నేను నివ్వెరబోయాను. నన్ను క్షమించు. మన స్నేహానికి అతనంటించిన మాలిన్యాన్ని ఇక్కడే వదిలేసి, మంచి జ్ఞాపకాలతో వెళ్లిపో"

నీ
హైమ

నా కళ్లల్లో నీరు తిరిగాయి. గాయపడిన హైమ హృదయం స్పష్టంగా కనిపిస్తోంది ప్రతి అక్షరంలోనూ. ఎంత అభిమానవతి హైమ! నేనెంత అపార్థం చేసుకున్నాను? డబ్బు తిరిగి దీప కివ్వబోయాను. అమ్మకు ఇచ్చేయమని.

కానీ దీప ఆ డబ్బు వంక పాముని చూచినట్లు చూసి బెదిరి వెనక్కి జరిగింది. "అత్తా! అమ్మ రాత్రి నుంచి ఏడుస్తూనే ఉంది. ప్రొద్దున్నే లేచి తన బంగారు గాజులు అమ్మి, ఈ డబ్బు తెచ్చి ఇచ్చింది. మీరు ఈ డబ్బు తీసుకోకపోతే అమ్మ ఏమయిపోతుందో?" దీప కళ్లలో నీళ్లు.

నా మనసంతా జాలితో నిండిపోయింది. దీపను దగ్గరకు తీసుకుని గుండెలకు హత్తుకున్నాను. ఏదో వెర్రి ఆపేక్ష ఆ క్షణంలో దీపపై! బహుశా హైమ వ్యక్తిత్వం దీపలో ప్రతిబింబిస్తుందేమో.. నన్ను చాలా ఆకట్టుకుంది.

హైమ వ్రాసిన లేఖ వెనుక గబ గబా వ్రాశాను.

*హైమా!*

నువ్వు.. నేను... అంటూ మనిద్దరినీ విడదీసి వ్రాశావు. మనం బాల్య స్నేహితులమే. మరచిపోయావా అన్నీ, అంతేనా! సరేగాని, నీకులాగే నీ పిల్లల్ని తీర్చిదిద్దు. నేను వచ్చే నాలుగేళ్లకు శాశ్వతంగా ఇండియా వచ్చేస్తాను. ఈలోగా నీకే అవసరమొచ్చినా మా నాన్నగారున్నారు. నేనున్నాను. మర్చిపోకు.

నీ
మీనా

దీప చేతికి జాబిచ్చి తన తలమీద చిన్నగా ముద్దు పెట్టాను.

"అత్తా! బై" అంటూ ఎర్రబడ్డ ముఖంతో కన్నీళ్లు తుడుచుకుంటూ వెళ్లిపోయింది.

ఎయిర్ పోర్టులో అందరికీ వీడ్కోలు చెప్పి విమానం ఎక్కి సీట్లో వెనక్కి జారగిలబడి కూర్చున్నాను. మనస్సంతా హాయిగా, ప్రశాంతంగా ఉందనిపించింది. బ్యాగులో సంచినిండా తెచ్చుకున్న మా ఊరి మట్టి ఓరగా నన్ను తొంగి చూస్తూ ఆప్యాయంగా అమ్మలా నన్ను సృజిస్తూ ఉంది. ■